మీకోసం

# ఎన్ఆర్ఐ సమాచారం

(ఎన్ఆర్ఐలకు ప్రత్యేకం)

## డల్లాస్‌లో గాంధీ స్మారక చిహ్నం వద్ద శ్రీమతి ఈలా గాంధి నివాళి

గాంధీజీ మనుమరాలు 76 సంవత్సరాల శ్రీమతి ఈలా గాంధీ డల్లాస్ (ఇర్వింగ్ నగర్)లో గల గాంధీజీ స్మారకచిహ్నం వద్ద ఫిబ్రవరి 13న దర్శించి ఘనంగా నివాళులర్పించారు.

మహాత్మాగాంధీ స్మారక ప్రదేశానికి ఉత్తర టెక్సాస్‌లో గల ట్రస్టు కార్యదర్శి శ్రీ కాల్వలరావు, శ్రీమతి ఈలా గాంధీజీని సాదరంగా స్వాగతించి, ఇది అమెరికాలో అతిపెద్ద గాంధీజీ స్మారక ప్రదేశమని, స్థానిక భారతీయుల మద్ధతు, కృషీ ఫలితంగానే ఈ ప్రదేశాన్ని ఇంత అభివృద్ధి చేయగలిగామని, ఇదొక సాకార స్వప్నమని వివరించారు.

మహాత్మాగాంధీ స్మారక ట్రస్టు ఛైర్మన్ డా॥తోటకూర ప్రసాద్ ముఖ్య అతిథిని సభకు పరిచయం చేస్తూ– గాంధీజీ మనుమరాలిని ఇక్కడ డల్లాస్‌లోని స్మారకచిహ్నం వద్ద పూలనివాళి అర్పిస్తుండగా చూడటం, ఒక చారిత్రక ఘట్టమని, శ్రీమతి ఈలా గాంధీ తన తాతగారి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని, సామాజిక సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, అత్యధిక సమయాన్ని వెచ్చిస్తున్నందుకు మేము ఆమెను మనసారా అభినందిస్తున్నామన్నారు. మహిళా సేవాసంఘ కార్యవర్గ సభ్యురాలిగా ఆమె చేస్తున్న సేవలు నిరుపమానమని, ఆమె దక్షిణాఫ్రికా పార్లమెంటు సభ్యురాలిగా, ఉప్పు సత్యాగ్రహ కమిటీ అధ్యక్షురాలిగా అసమాన సేవలు అందిస్తున్నారని అన్నారు.

శ్రీమతి ఈలా గాంధీ తమ సందేశంలో మహాత్మాగాంధీ స్మారక ట్రస్టువారి సేవలను, వారు డల్లాస్ నగరానికి శోభని కల్గిస్తూ నిర్మించిన సుందరమైన స్మారకాన్ని ప్రసంశించారు. ఆమె అక్కడి భారతీయులను గాంధీజీ సిద్ధాంతాలను పాటిస్తూ, తర్వాత తరానికి కూడా అందజేసేందుకు ప్రయత్నించమన్నారు. సత్యమూ, అహింస, ప్రేమ, దయ, గౌరవం మరియు సమానత్వం అనే గాంధీజీ విలువల్ని సమాజంలో సుస్థిరం చేసేందుకు కృషి చేయాలన్నారు.

ట్రస్టు కోశాధికారి శ్రీ సల్మాన్ ఫర్‌షోరీ కార్యక్రమం ముగింపులో సమావేశానికి హాజరైన వారిని అభినందించారు. శ్రీమతి ఈలా గాంధీ ప్రత్యేకంగా గాంధీ స్మారకానికి విచ్చేసి, ఘనంగా నివాళులు అర్పించినందుకు ధన్యవాదాలు చెబుతూ, గాంధీజీ సిద్ధాంతాలను తప్పక అనుసరిస్తామని హామీ ఇచ్చారు. టీవీ 5 మీడియాకు, బొంబాయి ఫొటోగ్రఫీ, మ్యాజిక్ మస్తీ మ్యాజిక్ మరియ ఇతోధిక సహకారం అందించిన వెంకీ మొదలగు వారికి ధన్యవాదాలు తెలిపారు. ట్రస్టు బోర్డు డైరెక్టర్లు తయ్యాబ్ కుందావాల, జాక్ గోద్వానీ, IANT & IAFC నాయకులైన సూర్య, హేమంత్, తన్వీర్, బెంజీర్ అర్ఫీ, డా॥సి.ఆర్.రావ్, ప్రొ॥నిరంజన్ త్రిపాఠీ, ప్రొ॥రీతూ ఖిండూరీ, డా॥విశ్వనాధమ్ పులిగండ్ల తదితరులు గాంధీజికి ఘనంగా నివాళులర్పించారు. ✶



**Mrs. Ela Gandhi, granddaughter of Gandhiji, pays tribute at Gandhi Memorial in Dallas.**

*Dallas, TX: Mrs. Ela Gandhi, 76, granddaughter of Mahatma Gandhiji visited Gandhi Memorial Plaza in Dallas (Irving City) on February 13th to pay rich tribute to Gandhiji.*

*Mr. Rao Kalvala, Secretary of Mahatma Gandhi Memorial of North Texas (MGMNT), welcomed Mrs. Ela Gandhiji, explained the prominence, the community support and the hard work went in to realize the dream of the community to have this largest Gandhi Memorial in the USA in the heart of the DFW metroplex.*

*Dr. Prasad Thotakura, MGMNT Chairman while introducing the Chief Guest stated that "it is an historic moment to see granddaughter of Gandhiji to pay rich floral tribute to Gandhiji here at Gandhi Memorial in Dallas. We appreciate Mrs. Ela Gandhi for continuing Gandhiji's legacy by spending a lot of time in the community as social worker, serving as an executive member of the Natal Organization of Women, serving on Natal Indian Congress as Vice President and as a Chair of Salt March Committee and also as a Member of Parliament in South Africa".*

*Mrs. Ela Gandhiji, daughter of Mrs. Sushila and Mr. Manilal Gandhiji lives in Durban, South Africa along with her family members. She was bestowed with Padma Bhushan Award from the Government of India in 2007 and Community of Christ International Peace Award in 2002.*

*Mrs. Ela Gandhi in her message appreciate the efforts of MGMNT, the community and the City for having such a beautiful memorial in Dallas. She advised to the community to follow the principles of Gandhiji and try to inculcate the same in the next generation. She emphasized Gandhiji's value foundations of society – Truth, Nonviolence, Love, Compassion, Respect and Equality are ever applicable and in all continents.*

*Mr. Salman Farshori, MGMNT Treasurer, in his closing remarks thanked the community for attending the event, Elaji for visiting the Gandhi memorial to pay rich tribute to Gandhiji and assured that the community follow the principle of Gandhiji. He further thanked TV 5 media, Bombay Photography, Music Masti Magic and Venky for their help and support to make the event successful.*

*MGMNT Board of Directors Taiyab Kundawala, Jack Godhwani, leaders from IANT and IAFC namely Sury, Hemanth, Tanvir, Benzir Arfi, Dr. C. R Rao, Prof. Niranjan Tripathy, Prof. Ritu Khanduri, Dr. Viswanadham Puligandla attended the event to pay rich tribute to Gandhiji along with several other community members.*